మరో సినిమాకు విజయ్ గ్రీన్ సిగ్నల్




తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

The largest telugu daily news paper

హైదరాబాద్ 25-01-2025 శనివారం సంపుటి 1. సంచిక 173










Www.dailyreport Telugu.com

Hyderabad ,Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Suryapet, Sangareddy, Medak ,Siddipet ,Eluru, Kurnool , Warangal


# కేంద్ర ఆర్థికశాఖ మంత్రితో ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమావేశం





దావోస్ నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు
కేంద్ర ఆర్థికశాఖ మంత్రితో కీలక సమావేశం
ఏపీకి సంబంధించిన అంశాలపైనే ప్రధాన చర్చ

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. ఈ భేటీ దాదాపు 45 నిమిషాల పాటూ సాగగా.. ఫిబ్రవరి 1న పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్ రానుండటంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్థిక అంశాలపై కేంద్ర ఆర్థికమంత్రితో చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది.. కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత కల్పించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం

# బంగారం@ రూ.83,000

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

న్యూఢిల్లీ: పసిడి వరుసగా ఎనిమిదో రోజూ ఎగబాకి సరికొత్త జీవితకాల రికార్డు గరిష్ఠానికి చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం..ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం రూ.200 పెరిగి రూ.83,100కు చేరింది. బంగారం రూ.83,000 దాటడం ఇదే తొలిసారి. 99.5 స్వచ్ఛత లోహం రేటు కూడా రూ.200 పెరుగుదలతో రూ.82,700కు ఎగబాకింది. వెండి సైతం కిలో రూ.500 పెరుగుదలతో రూ.94,000 ధర పలికింది. కాగా, ముంబై స్పాట్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం రూ.80,348, 99.5 శాతం ప్యూర్ గోల్డ్ రేటు రూ.80,026కు చేరింది. కిలో వెండి రూ.91,211గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్ విషయానికొస్తే, 24 క్యారెట్ల గోల్డ్ రూ.82,420కి, 22 క్యారెట్ల రేటు రూ.75,550కి పెరగగా.. కిలో వెండి రూ.1.05 లక్షలకు ఎగబాకింది.

- సరికొత్త రికార్డు స్థాయికి ధర.. వరుసగా 8వ రోజూ పైపైకి..
- అంతర్జాతీయ అనిశ్చితులే కారణం..
- ఈ ఏడాదిలో 3,000 డాలర్లకు ఔన్స్ గోల్డ్!



అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, వాణిజ్య విధానాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి పెరిగింది. ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న పసిడికి మళ్లీ డిమాండ్ పెరిగిందని బులియన్ విశ్లేషకులు వెల్లడించారు. దాంతో దేశీయంగానూ ఈ విలువైన లోహం ధరలు కొండెక్కుతున్నాయని వారన్నారు. అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి రేటు ఒకదశలో 15.50 డాలర్లు (0.56 శాతం) పెరిగి 2,780.50 డాలర్లకు చేరింది. వెండి సైతం 1.53 శాతం ఎగబాకి 31.32 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.

# కాంగ్రెస్ పార్టీ అంటే నెహ్రూ కుటుంబం అన్నట్లుగా తయారైంది : కిషన్ రెడ్డి

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

ప్రజా ప్రభుత్వాలను కూల్చివేసి, పత్రికా స్వేచ్ఛను హరించి వేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం గురించి అవగాహన లేని, రాజ్యాంగం చదవని వ్యక్తి రాహుల్ గాంధీ అని, ఆయనకు రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని కేంద్ర మంత్రి విమర్శించారు. శుక్రవారం భారత రత్న కర్పూరీ ఠాకూర్ జయంతి సందర్భంగాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..మాతృభాష పరిరక్షణలో భాగంగా హిందీ భాష ప్రోత్సాహానికి ఠాకూర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. గతంలో రాజకీయ పార్టీల కనుసైగలతో పద్మ అవార్డులు వచ్చేవని, నేడు నిస్వార్థంగా దేశం కోసం పని చేసిన మహానుభావులకే అవార్డులు ఇచ్చి గౌరవించుకుంటున్నామని పేర్కొన్నారు.

రాజ్యాంగం గురించి అవగాహన లేని, రాజ్యాంగం చదవని వ్యక్తి రాహుల్ గాంధీ అని, ఆయనకు రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని కేంద్ర మంత్రి విమర్శించారు



# పెచ్చులూడిన అంగన్‌వాడీ భవనం ఆరుగురు చిన్నారులకు గాయాలు

**డైలీ రిపోర్ట్, నారాయణఖేడ్ జనవరి 24 :**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్‌లో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రం పైకప్పు పెచ్చులు ఊడి పడడంతో ఆరుగురు చిన్నారులు గాయపడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభమైన కొద్దిసేపటికే పై పెచ్చులూడి చిన్నారులపై పడ్డాయి. దీంతో అభిలాశ్, మౌనిక, వనిత, అంకిత, హారిక, ప్రణయ్‌కుమార్‌లకు గాయాలయ్యాయి.



# అదానీకి శ్రీలంక సర్కారు షాక్!

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబంఒధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూణెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.



తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
శనివారం 25-01-2025

# శంకర్పల్లి మండలం మోకిలా గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ.



మోకిలా గ్రామం లోఎమ్మార్పీఎస్ నూతన కమిటి ఎన్నుకోవడం జరిగింది.అంబేద్కర్ ప్రెసిడెంట్ ఎల్, ఎల్లయ్య, మాజీ సర్పంచ్ వై. ఆనంద్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్. ల్యగల కిరణ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్. పీ. సురేందర్ ,సెక్రటరీ. వి. కరుణాకర్ ,జనరల్ సెక్రటరీ. ఎల్. శేఖర్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మరియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కడిగిల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**శంకర్పల్లి ,జనవరి24,(డైలీ రిపోర్ట్):**

# టీఎన్జీవోస్ కాలనీ సమస్యలను పరిష్కరించండి -పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీకి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు



**శేరిలింగంపల్లి ప్రతినిధి,జనవరి 24:(డైలీ రిపోర్ట్):**

టీఎన్జీవోస్ కాలనీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వివేకానంద నగర్ లోని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ నివాసంలో కాలనీవాసులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే టీఎన్జీవోస్ కాలనీ లో పర్యటిస్తానని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ రావు,వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, సల్లావుద్దీన్ మరియు టీఎన్జీవోస్ కాలనీ వాసులు సుధాకర్, సంజీవయ్య,హనుమ, సాయి రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు యువత బానిస కావద్దు: ఐపీఎస్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య




**శంకర్పల్లి జనవరి 24:(డైలీ రిపోర్ట్):**

యువత మతు పదార్థాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యవసానలకు దూరంగా ఉండి జీవిత లక్ష్యం వైపు పయనించాలని ఐపీఎస్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఐబీఎస్ కాలేజీలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ఐఎఫ్ హెచ్ఈ హైదరాబాద్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన వ్యసనాల నివారణ అవగాహన సదస్సు హైదరాబాద్ నిరమయ తరంగ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ యువత మత్తు ఎదార్థాలు, మాదకద్రవ్యాలవైపు మొగ్గుచూపడం ఆందోళన కలిగిస్తోందన్నారు. యువత వీటికి ఆకర్షణకు గురై ఒకసారి అలవాటుపడితే దానినుంచి బయటకురావడం కష్టమన్నారు. కొంతమంది స్వార్థపరులు యువతనే టార్గెట్ చేసుకొని మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని తెలిపారు.అనంతరం నిరామయ్య తరంగ్ అధికారిక లోగోను ఎస్పీ ఆవిష్కరించారు. నిరామయ తరంగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించే వీడియో ప్రజెంటేషన్ విద్యార్థులచే నుక్కడ్ నాటక్ (వీధి నాటకం) ప్రదర్శన చేశారు. మాదకద్రవ్యాల వినియోగ భయానకతను ఆవిష్కరించడంతోపాటు సామూహిక చర్యల యొక్క ప్రాముఖ్యతను హైలెట్ చేసింది. అతిథులు, విద్యార్థులు డ్రగ్ ఫ్రీ సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రిజిస్ట్రార్ విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఎస్ విజయలక్ష్మి, డైరెక్టర్ కల్నల్ ఎస్.పి. విశ్వనాథ్, అడ్మినిస్ట్రేషన్ జాయింట్ రిజిస్ట్రార్ మధుసూదన్ రావు, డైరెక్టర్ డా. వేణు గోపాల్ రావు, వైస్ ఛాన్సలర్ డా. ఎల్ ఎస్ గణేష్, తెలంగాణ యాంటీ-నార్కోటిక్ బ్యూరో డిఎస్పి హరీష్ చంద్రారెడ్డి, మోకిల ఎస్సై ధార్మియా రాథోడ్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి పట్టణంలో రూ.14 కోట్ల 70 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



**శంకర్పల్లి జనవరి 24:(డైలీ రిపోర్ట్):**

శంకర్పల్లి మున్సిపాలిటీకి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, శుక్రవారం శంకర్పల్లి మున్సిపాలిటీలో పలు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు శంకరపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగానే ఏర్పడిన శంకరపల్లి మున్సిపాలిటీలో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరిచినట్లు ఇంకా ఏమైనా మిగిలిన పనులు ఉంటే అవి కూడా తొందరగా పూర్తి చేస్తామని అన్నారు, మున్సిపల్ చైర్ పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన శంకర్పల్లి మున్సిపాలిటీ ని ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో అభివృద్ధి పరిచినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ వి వెంకటరామిరెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, మరియు మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.